# ఘర్షణ

**రావులపల్లి సునీత**

'ఘర్షణ' సినిమా చూసి హాలు నుండి బయటి కొచ్చాం ప్రకాష్, నేనూ. తొమ్మిది గంటల సమయం. చలి చలిగా వుంది.

"చలి...చ...లి..." పాంటు జేబుల్లో రెండు చేతులూ కుక్కి, వున్న చలికన్నా ఎక్కువే వణుకుతూ అన్నాడు ప్రకాష్.

"ఒక బాటిల్ బీర్ కొట్టి... వెళ్దామా?"

మిత్రుడు సమ వయస్కుడే అయినా, నా దగ్గర గారాలు పోవడం మామూలే.

"ఈ చలిలో బయటెందుకు గానీ, సరుకు పట్టుకెళ్ళి ఆ పని మీ ఇంట్లోనే చేద్దాం పద."

"ఆ...ఆ...!" నోరు తెరిచి ఠక్కున ఆగి పోయాడు నాటకీయంగా.

"ఏం? ఏమైంది?" నవ్వుకుంటూ అడిగాను.

గొంతులో విషాదం నింపుకొని అన్నాడు. "రేపు మీరెవరూ నన్ను చూడలేరురా!"

"వేషాలెయ్యకుండా నడు" అంటూ ఎదురుగా వున్న లిక్కర్ షాపు వైపు కదిలాను. చటుక్కున నా చెయి పట్టుకు లాగి,

"వేషాలు కాదురా బాబూ! ఆ ఏడుపేదో బయటే ఏడవక ఇంట్లోకి కూడా తెచ్చావా అని, నువ్వెళ్ళి పోయాక మా ఆవిడ నన్ను పొయ్యి మీద పెట్టకుండా తన కిష్టమయిన రొయ్యల వేపుడులా వేయించి, బయట మురిక్కాలవలో పారబోస్తుంది. నన్ను నమ్మరా! మళ్ళీ రేపు నువ్వే చింతించాల్సొస్తుంది" సీరియస్ నటిస్తూ అన్నాడు.

"ముక్కలు ముక్కలుగా వేపుడయిపోయినా, నువ్వా మురిక్కాలవలోంచి కూడా లేచి రాగలవని నాకు తెలుసుగానీ, తన కిష్టమయిన రొయ్యల వేపుళ్ళా చేసుకొని తినేసెయ్యక, కాలవలో పార బొయ్యడమెందుకురా మీ ఆవిడ?"

"మరి నేను మందు మీదుంటాను కదా, తింటే తనకీ నిషా ఎక్కుతుందని..." వెంటనే అందుకుని అన్నాడు. స్పాంటేనియస్ జోకర్ మా వాడు.

పెద్దగా నవ్వుకుంటూ ఇద్దరం బార్ వైపు నడిచాం.

"సినిమా బ్రహ్మాండంగా వుంది కదూ!" బీర్ సిప్ చేస్తూ అన్నాడు ప్రకాష్.

"అందుకేగా నేను రెండోసారి చూశాను" నాకు చాలా నచ్చడాన్ని గొంతులో పలికిస్తూ ••



డిసెంబర్ 3న విడుదల



ఆమె కీట్స్ పొయ్ట్రీ చదువుతుంది.
వర్డ్స్‌వర్త్‌ని, అభిమానిస్తుంది.
ఆమె ప్రేమని ఆర్థించడానికి వచ్చిన వ్యక్తికి
ఓ అజ్ఞాత వ్యక్తిని చూపించి
హత్య చేయమని ప్రోత్సహిస్తే...?
దాని పర్యవసాన మేమిటి...?
ఉత్కంఠం ఊపిరిగా సాగిన
ఉత్తేజకరమైన నవల



* సెన్సేషనల్ రచయిత
సూర్యదేవర
రామమోహనరావు కథకు
టి.వి. ప్రసాద్ అపురూప కథనం
'రివెంజ్' వెల: రూ. 25/-

కన్నీటి లోయ కంఠంనేని రాధాకృష్ణమూర్తి – 30-00
(పల్లకి సీరియల్)
సైకోకిలా " – 25-00
మోడరన్ టైలరింగ్ – 20-00
(లేడీస్, జెంట్స్ అండ్ చిల్డ్రన్)
లూనా, మోపెడ్, మోటారు సైకిల్ రిపేరింగ్
అండ్ మెయింటెనెన్స్ — 15-00
కోళ్ళ పెంపకం, సంరక్షణ — 9-00
చిన్న చిన్న రోగాలు, చిట్కా వైద్యాలు – 9-00



డీలక్స్ పబ్లికేషన్స్
ఏలూర్ రోడ్,
విజయవాడ-2

అన్నాను.

"కానీ, విశ్వనాధంకి రెండో భార్యే మొదటి భార్య అయ్యుంటే బాగుండేది!"

"అదేం కోతి ఆలోచన?"

"కోతి ఆలోచన కాదు, నిజంగానే. మొదటి భార్య తాగనివ్వదుగా. జయచిత్ర మొదటి భార్య అయ్యుంటే, ఎంచక్కా గురుడు అసలింట్లోనే మందు కొట్టుండేవాడు. అప్పుడప్పుడూ చిన్న భార్య దగ్గర కెళ్ళొస్తుండే వాడు. టెన్షన్ తగ్గేది. 'నా కొడుకుని తాగించి చంపుతున్నారో' అనే ముసల్దాని వెధవ గోల కార్తీక్‌కి తప్పేది కదా?" గొప్ప సత్యాన్ని కనిపెట్టినట్లు చూశాడు ప్రకాష్ నా వైపు.

"ఖచ్చితంగా ఇది కోతి ఆలోచనే." ఒక క్షణం ఆగి అన్నాను "జయచిత్ర రెండవ భార్య కాబట్టే తాగనిస్తోంది! ఆవిడే మొదటి భార్య అయ్యుంటే ... కథ మళ్ళీ మామూలే! చిన్నింట్లో తాగి రావడం, పెద్దింట్లో చివాట్లు తినడం..."

"అదెలా? మనుషుల స్వభావాన్ని బట్టి కదా ప్రవర్తిస్తారు!" ఆశ్చర్యంగా అన్నాడు.

"అవును స్వభావాన్ని బట్టే ప్రవర్తన వుంటుంది. కానీ చాలా సార్లు ఆ స్వభావాన్ని 'సామాజిక న్యాయం' నిర్ణయిస్తుంది!"

"నాయనా! నీ సమాజాలూ, న్యాయాలూ అంటూ నన్ను గందరగోళం చెయ్యక సరళంగా సంగతి చెప్పు. ఇప్పుడే మందు పని చెయ్యడం మొదలెట్టింది. నీ భాష వింటే 'నిషా' అరికాళ్ళలోకి జారి పోయేట్లుంది" ఒక్క చేత్తో తమాషాగా నవ్వు పుట్టించే చేట్లు నమస్కరిస్తూ అన్నాడు.

నవ్వుకుంటూ మొదలెట్టాను.

"మహానుభావా, మొదటి భార్యకుండే వైవాహిక హక్కులు, సామాజిక గౌరవం రెండవ భార్య కుండవు. ఆ విధంగా సామాజిక భద్రత ఆవిడకు లేదు. ఉన్న ఒకే ఒక్క భద్రతా, ఆధారం 'భర్త' అంచేత ఆవిడ కిష్టం లేకపోయినా, అతని కిష్టమయిన పనులన్నీ ఆవిడ దగ్గర చేయనిస్తుంది. తాగుడు వల్ల అతని ఆరోగ్యం చెడుతుందని తెలిసినా, మానసికంగా ఆవిడ నలుగుతున్నా అతన్ని తాగవద్దని చెప్పదు. ఆవిడ దగ్గర అతను ఏ రకంగనూ అసంతృప్తి చెందడం ఆమె కిష్టంవుండదు."

"మానసికంగా నలుగుతుందనే మాట నిజమే. ఇద్దరు భార్యలూ సినిమాలో ఒక్కసారి కూడా నవ్వ లేదు" మధ్యలో అందుకుని అన్నాడు ప్రకాష్.

"గుర్తించావన్నమాట!

నలుగుడు ఇద్దరికీ వుంటుంది. తనకు అన్యాయం చేశాడన్న కసి పెద్ద భార్యకుంటుంది. సామాజిక సానుభూతి, హక్కు, భద్రత... అన్నీ వుండడం వల్ల అసంతృప్తి వల్ల వచ్చిన కసి ఏదో ఓ రూపంలో బయట పెడుతుంటుంది. అధికారంతో కట్టడి చెయ్యాలని చూస్తుంది. ఆ కట్టడి నుండీ పారిపోయి చిన్న భార్య దగ్గర కోరికలు తీర్చుకుంటాడు. అక్కడే హాయిగా వుందనుకుంటాడు. అంచేత జయచిత్ర పెద్ద భార్య అయినా, పెద్ద భార్యలాగే ప్రవర్తిస్తుంది తప్ప చిన్న భార్య జయచిత్రలా వుండదు! కానీ అతను చేసిన పని వల్ల అతనికీ ఘర్షణే, అతనికి సంబంధించిన అందరిలోనూ ఘర్షణే! పేరు ఎంత గొప్పగా పెట్టాడు మణిరత్నం!!"

"అవును. హాట్సాఫ్ జీనియస్ మణిరత్నం! నాకు సొల్యూషన్ కూడా చూపించాడు!"

"ఏంటది?"

"సుఖాన్ని పంచడం కూడ మనుషుల స్వభావాల్లో గాక సామాజిక స్థితిగతుల మీద వుంది కాబట్టి,

చిన్నిల్లు పెట్టరా నరుడా:

మందు సుఖమును జూరు గురుడా!" .నా చేతిలో బీర్ మగ్గు కూడా లాక్కుని గటగటా మింగి, అభినయిస్తూ మరీ అన్నాడు ప్రకాష్ నవ్వకేం చెయ్యను?? అస్సలు సీరియస్‌నెస్ లేదు వీడికి. ఫిలాసఫీ ఏం అబ్బుతుంది!!

◆

